నేటి దినపత్రిక
సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

సోమవారం | 14 అక్టోబర్ 2024 | పేజీలు 8

# మైపాడు బీచ్‌కు మహర్దశ

- మైపాడు రోడ్డు ఫోర్ లైన్ విస్తరణ పనుల ప్రారంభం
- పర్యాటక అభివృద్ధికి మార్గం సుగమం
- రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించండి
- ఫోర్‌లైన్ విస్తరణ పనులకు ప్రజలు సహకరించాలి
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



2లో..

ఫోర్‌లైన్ రోడ్డు నిర్మాణం మైపాడు సాగర తీరంలో పర్యాటక అభివృద్ధికి కీలక మలుపు అని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. - నెల్లూరు, మేజర్‌న్యూస్ :



# వస్త్రదానం అన్నదానం అభినందనీయం

43వ డివిజన్‌లోని ఫిష్ మార్కెట్లో అన్న, వస్త్ర దానంలో పాల్గొన్న మంత్రి, ఎంపీ, పట్టాభి

- అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన నేతలు
- అందరితో కలిసి భోజనం చేసిన నారాయణ, వేమిరెడ్డి
- భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్ష

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

గత 45 ఏళ్లుగా ప్రతి ఏటా విజయదశమి సందర్భంగా అన్నదానం, వస్త్రదానం నిర్వహించడం చాలా గొప్ప విషయమని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. నెల్లూరు నగరం 43వ డివిజన్‌లోని ఫిష్ మార్కెట్లో.. శివయ్య, వివేక్ మిత్ర బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం, వస్త్రదానం కార్యక్రమాన్ని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మంత్రి పొంగూరు నారాయణ, రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి కలిసి ప్రారంభించారు. ముందుగా శివయ్య, వివేక్‌ల ఆధ్వర్యంలో ఎంపీ వేమిరెడ్డి, మంత్రి నారాయణ, పౌర సరఫరాల శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డిలకు తదితరులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు అమ్మవారికి -మిగతా 2లో



## భారీ వర్షాల హెచ్చరిక నేపథ్యంలో..

## అధికార యంత్రాంగం

# అప్రమత్తంగా ఉండాలి

- ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి
- మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళారాదు
- నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు
- జిల్లా కలెక్టర్ ఆనంద్


**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

అల్పపీడనం ,తుఫాను ప్రభావం వల్ల రాబోయే మూడు రోజులు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికార యంత్రాంగం మంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. ఆదివారం వెబెక్స్ ద్వారా అధికారులతో సమావేశమైన కలెక్టర్.. భారీ వర్షాల హెచ్చరిక నేపథ్యంలో అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు ఇచ్చి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాబోయే మూడు, నాలుగు రోజులు అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. భారీ వర్షాలు, తుఫాను వచ్చినట్లయితే ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోవడానికి అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలని సూచించారు.

**కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు :**

నెల్లూరు కలెక్టర్ కార్యాలయంలో 0861 – 2331261, 7995576699 – 1077 నెంబర్లు నిరంతరం పని చేసేలా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, మూడు షిఫ్టులలో సిబ్బందికి డ్యూటీలు వేసినట్లు కలెక్టర్ చెప్పారు. డివిజన్ మండల కేంద్రాల్లో కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేయాలని ఆర్డీవోలు, తహసీల్దార్‌లకు కలెక్టర్ ఆదేశించారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని, సముద్రంలో వేటకు వెళ్లి ఉంటే వెంటనే తిరిగి బయటకు రావాలని సూచించారు. వేటకు ఎవరు వెళ్ళారో ఆరా తీసి, తిరిగి వచ్చేవిధంగా మత్స్యశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్, -మిగతా 2లో

# విజయవంతంగా టెంపుల్ సిటీ బ్రోచర్ ఆవిష్కరణ





- అన్ని వసతులతో టెంపుల్ సిటీ లేఅవుట్
- ఆదరించిన కస్టమర్ దేవుళ్లకు కృతజ్ఞతలు
- భువనేష్ లైఫ్ స్పేస్ సంస్థ ఎండీ బాబురావు

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :**

గొలగమూడి సమీపంలోని ఆదివారం నూతనంగా ఏర్పాటు చేసిన టెంపుల్ సిటీ లేఅవుట్‌లో సంస్థ ఎండీ బాబురావు ముఖ్యులతో కలిసి బ్రోచర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంస్థ సీఈవో ప్రవీణ్ కుమార్, డైరెక్టర్లు, కస్టమర్లు, ప్రముఖ నాయకులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సంస్థ ఎండీ మాట్లాడుతూ.. టెంపుల్ సిటీ బ్రోచర్ ఆవిష్కరణ విజయవంతంగా సాగిందన్నారు. కస్టమర్ దేవుళ్ళు అధిక సంఖ్యలో పాల్గొని ప్లాట్లను కొనుగోలు చేయడం జరిగిందన్నారు. కస్టమర్లకు అన్ని సదుపాయాలతో పాటు 40 అడుగుల రోడ్డు విస్తీర్ణం, ఆహ్లాదకరమైన వాతావరణం.. వెంకయ్యస్వామి దేవస్థానానికి అతి సమీపంలో టెంపుల్ సిటీ లేఅవుట్ ఏర్పాటు చేయడంతో ఈ ప్రాంతం అభివృద్ధితో పాటు ఆహ్లాదకరమైన వాతావరణంలో టెంపుల్ సిటీ లే అవుట్ నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ లేఅవుట్‌లో కస్టమర్ల కోసం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానాన్ని కూడా నిర్మాణం చేయబోతున్నట్లు చెప్పారు. ఇదే లేఅవుట్‌ను పక్కనే త్వరలో అవుటర్ రింగ్ రోడ్డు నిర్మాణం రాష్ట్ర ప్రభుత్వం -మిగతా 6లో

## పోలీసు కార్యాలయంలో

# విజయదశమి వేడుకలు



కుటుంబ సమేతంగా ఆయుధ పూజలో ఎస్పీ కృష్ణకాంత్

**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** విజయదశమి (దసరా పండుగ) పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో దసరా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ కుటుంబ సమేతంగా పాల్గొని ఆయుధపూజ నిర్వహించారు. మొదట క్యాంప్ కార్యాలయం, స్పెషల్ బ్రాంచ్, పురాతన, నూతన జిల్లా పోలీసు కార్యాలయం, మోటార్ ట్రాన్స్పోర్ట్ కార్యాలయంలో ఆయుధపూజ మోటారు ట్రాన్సుపోర్ట్ విభాగంలోని వాహనపూజ నిర్వహించారు. సిబ్బంది -మిగతా 2లో

# మైపాడు బీచ్‌కు మహర్దశ : ఎమ్మెల్యే వేమిరెడ్డి




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఫోర్‌లైన్ రోడ్డు నిర్మాణం మైపాడు సాగర తీరంలో పర్యాటక అభివృద్ధికి కీలక మలుపు అని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు–మైపాడు మధ్య నిర్మాణం తలపెట్టిన ఫోర్‌లైన్ రోడ్డు విస్తరణ పనులను ఆమె ప్రారంభించారు. ఇందుకూరుపేట మండలం నరసాపురం వద్ద ఫోర్‌లైన్ విస్తరణ పనుల భూమిపూజ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇందుకూరుపేట మండల అభివృద్ధికి మైపాడు రోడ్డు విస్తరణ ఎంతో దోహద పడుతుందన్నారు. మైపాడు బీచ్ సందర్శించే పర్యాటకులకే కాకుండా గంగపట్నం వెళ్లే శ్రీచాముండేశ్వరి అమ్మవారి భక్తులకు ఈ రోడ్డుతో ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. వందల కొద్ది వాహనాలతో నిత్యం రద్దీగా వుండే మైపాడు రోడ్డు విస్తరణతో రోడ్డు ప్రమాదాలు తగ్గడమే కాకుండా ఈ ప్రాంత రైతాంగం, మత్స్యకారులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మైపాడు రోడ్డు ఫోర్‌లైన్ విస్తరణ పనులకు సంబంధించి సెంట్రల్ రోడ్ అండ్ ఇంఫ్రాస్ట్రక్చర్ ఫండ్స్ ద్వారా కేంద్రం నుంచి 48 కోట్ల రూపాయలు నిధులు సాధించడంలో దువ్వూరు కళ్యాణ్ రెడ్డి పాత్ర అభినందనీయమన్నారు. నాణ్యతా ప్రమాణాలతో రోడ్డు నిర్మాణం చేసి ప్రజలకు అసౌకర్యం కలగకుండా త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.

కోవూరు నియోజకవర్గ పరిధిలోని గ్రామీణ రోడ్ల నిర్మాణానికి సంబంధించి 64 కోట్ల రూపాయల వ్యయంతో అంచనాలు రూపొందించి ఉన్నామని త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామన్నారు. గత కొనేళ్ళుగా కనీస మెయింటెనెన్స్ లేక దెబ్బదిన్న రహదారుల ప్యాచ్ వర్కులు ప్రభుత్వ పరంగాను కొన్ని అత్యవసరమైన పనులను విపిఆర్ ఫౌండేషన్ ద్వారా చేయిస్తున్నామన్నారు. గత ఐదేళ్లుగా కోవూరు నియోజకవర్గ పరిధిలో సాగునీటి కాలువల మరమ్మత్తుల విషయంలో ఓఎన్ఎం, ఎఫ్‌డీఆర్ లాంటి ఒక్క పని జరిగిన దాఖలాలు లేవన్నారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలో మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే నియోజకవర్గ వ్యాప్తంగా సాగునీటి కాలువల మరమత్తులు జరుగుతున్నాయని, కొన్ని అత్యవసర సందర్భాలలో రైతుల విజ్ఞప్తి మేరకు వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా చేయిస్తున్నామని తెలిపారు. త్వరలో "పల్లె పండుగ" పేరిట జరిగే కార్యక్రమం ద్వారా గ్రామాలలో సమస్యలను గుర్తించి 15వ ఆర్థిక సంఘ నిధులతో గ్రామాభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నామన్నారు. రానున్న అయిదేళ్ల కాలంలో ఓ వైపు సంక్షేమం, మరో వైపు అభివృద్ధి సమాంతరంగా సాగాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి అండగా నిలిచి సంపూర్ణ మద్దతు తెలపాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఇందుకూరుపేట టీడీపీ మండల అధ్యక్షులు రావెళ్ల వీరేంద్ర నాయుడు, సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, స్థానిక టీడీపీ నాయకులు సురేష్ నాయుడు, కొండూరు సుధాకర్ రెడ్డి, దేవిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి జనసేన నాయకులు గుడి హరికుమార్ రెడ్డి, బీజేపీ నాయకులు కైలాసం శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

## పోలీసు కార్యాలయంలో విజయదశమి వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ క్యాంటీన్‌ను ప్రారంభించారు. సిబ్బందికి సౌకర్యవంతంగా ఉండేలా నాణ్యమైన టీ, కాఫీ, స్నాక్స్‌లను సరళమైన ధరలకు అందించే విధంగా క్యాంటీన్ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా దసరా ఉత్సవాలు జరిగే దేవాలయాలు, అమ్మవారి ఊరేగింపులు జరిగే ప్రదేశాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేశామన్నారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి



(మొదటి పేజీ తరువాయి)

రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు పెన్నానది గట్లను పరిశీలించాలని, పెన్నానది గట్లు బలహీనంగా ఉన్నా, గండ్లు పడే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి గండ్లు పడకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. తీర ప్రాంత గ్రామాల్లో టామ్ టామ్ ద్వారా, మైక్ ప్రచారం ద్వారా ప్రజలను అప్రమత్తం చేయాలని, భారీ వర్షాలు, తుఫాను సంభవిస్తే సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని, తీర ప్రాంతంలో పూరి గుడిసెలు, తాటాకు ఇళ్లలో ఉండే ప్రజలు పక్కా భవనాల్లో, తుఫాన్ షెల్టర్లకు వెళ్లేలా అప్రమత్తంగా ఉంటూ అవగాహన కల్పించాలన్నారు. సోమశిల ప్రాజెక్టు నీటి మట్టాలను తెలుసుకుంటూ.. పెన్నా నదికి వరద వస్తే నదీ పరివాహక ప్రాంతంలో ముంపుకు గురయ్యే గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆత్మకూరు ఆర్డీఓకు సూచించారు. యజమానులతో మాట్లాడి బోట్లు, జేసీబీలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ మేరకు స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలన్నారు. ఓవర్‌హెడ్ ట్యాంకులలో ముందుగానే తాగునీటిని నింపుకోవాలన్నారు. అధికారులందరూ హెడ్ క్వార్టర్స్‌లోనే ఉండాలని, జిల్లాస్థాయి నుండి గ్రామస్థాయి వరకు సెలవులో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులు రద్దు చేసుకుని హెడ్ క్వార్టర్స్‌లో అందుబాటులో ఉండాలని సూచించారు. ఆసుపత్రులలో అత్యవసర మందులు, పాముకాటు మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఆర్అండ్‌బీ, విద్యుత్, ఇరిగేషన్, రెవెన్యూ శాఖలతోపాటు ఇతర అధికార యంత్రాంగమంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని, ఒక్క ప్రాణ నష్టం కానీ, పశు నష్టం కానీ జరగకుండా చూసేందుకు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలని సూచించారు. వెబెక్స్‌లో జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఆర్డీవోలు, జిల్లా, మండల అధికారులు పాల్గొన్నారు.

**నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు :**

భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక 14న సోమవారం కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. ఈ విషయాన్ని అర్జీదారులందరూ గమనించాలని ఆయన సూచించారు.

## అన్నదానం, వస్త్రదానం అభినందనీయం

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నారాయణ, వేమిరెడ్డి, పట్టాభి చేతుల మీదుగా మహిళలకు చీరలు పంపిణీ చేయడంతోపాటు 300 మందికి అన్నదానం చేశారు. అదే విధంగా వేమిరెడ్డి, నారాయణలు వారితో కలిసి భోజనం చేశారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించారు.

మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ.. నెల్లూరు ఫిష్ మార్కెట్లో దాదాపు 45 ఏళ్ల నుంచి అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి, దసరా ఉత్సవాలను శివయ్య, వివేక్‌లు వైభవంగా నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. అదేవిధంగా మార్కెట్లో ఉండే సుమారు 300 మంది కలిసి ఈ పండుగను ఘనంగా జరుపుకోవడం గొప్ప విషయమన్నారు. 300 మందికి అన్నదానం, మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్నారన్నారు. నెల్లూరు నగరం 54 డివిజన్లలో ఉన్న ఫిష్ మార్కెట్లలో పెద్ద బజారు ఫిష్ మార్కెట్ చాలా పెద్దదన్నారు. అమ్మవారి దయతో ఫిష్ మార్కెట్లో ఉన్న ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో.. అష్టైశ్వరాలతో జీవించాలని ఆకాంక్షించారు.

ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలందరికి దసరా శుభాకాంక్షలు, విజయదశమిని పురస్కరించుకొని.. శివయ్య, వివేక్‌లు ఫిష్ మార్కెట్లో ఇలాంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు. ముఖ్యంగా అన్ని దానాల్లో కల్లా అన్నదానం చాలా గొప్పదని, పండుగ పూట 300 మందికి అన్నదానం చేయడం గొప్ప విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని సుమారు 45 ఏళ్ల నుంచి విజయవంతంగా నిర్వహిస్తుండడం సంతోషకరమన్నారు. శివయ్య, వివేక్‌లు, వారి మిత్ర బృందానికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని.. ఫిష్ మార్కెట్లో పని చేసే ప్రతి ఒక్కరి వ్యాపారం అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కేతంరెడ్డి వినోద్ రెడ్డి, ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# మేకపాటితో చింతం రెడ్డి సుబ్బారెడ్డి భేటీ

## హైవే బాధితులకు అండగా ఉంటాం



**సీతారాంపురం, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డితో మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు చింతంరెడ్డి వెంకటసుబ్బారెడ్డి మండల ఉపాధ్యక్షులు బసిరెడ్డి కృష్ణారెడ్డి బాలినేని మాబయ భేటీ అయ్యారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పనితీరు, జరగబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పార్టీ బలోపేతంపై చర్చించారు. ఈ సందర్భంగా చింతం రెడ్డి వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. బూటకపు వాగ్దానాలతో తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని తెలిపారు. అధికార పార్టీ కేవలం పెన్షన్ పెంపుతోనే కాలయాపన చేస్తున్నారు తప్ప, మిగిలిన ఐదు పథకాలను ఆటకెక్కించారని దోయబట్టారు. మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్, ప్రతి మహిళలకు 1500 రూపాయల నగదు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, లాంటి వాగ్దానాలు గాలిలో మాటలు లిగనే మిగిలి పోయాయని ధ్వజమెత్తారు. అబద్ధాలతో అధికారం చేపట్టిన ప్రభుత్వానికి మరికొంత సమయం కేటాయిస్తామని, రాష్ట్ర నాయకత్వం నుంచి వచ్చిన ఆదేశాను సారం, ప్రణాళికలు ఏర్పాటు చేసుకొని, ప్రజల పక్షాన ఉండి వాగ్దానాల అమలుపై అలుపెరగని పోరాటం చేస్తామని తెలిపారు. సీతారాంపురం మండలంలో చేపడుతున్న హైవే నిర్వాసితులను సైతం సరైన నష్టపరిహారం అందలేదని, భూములు కోల్పోయిన రైతులకు సరైన నష్ట పరిహారం అందరం లేదని తెలిపారు. ప్రభుత్వ భూములు సాగు చేసుకుంటున్నా రైతులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వడం లేదని తెలిపారు. త్వరలో జాతీయ రహదారుల నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులతో ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేసి రైతులకు నష్టపరిహారం అందేలా వైసీపీ అండగా ఉంటుందని తెలిపారు. త్వరలో ఉదయగిరి వైసీపీ ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి మండలంలో పర్యటిస్తారని తెలిపారు.

## గంగమ్మ తల్లికి ఘనంగా పల్లకి సేవ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూర్ గ్రామంలో విజయదశమి సందర్భంగా శనివారం రాత్రి యాదవ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా పల్లకి సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. గంగాభవాని అమ్మవారి పల్లకి సేవ మంగళ వాయిద్యాలతో, వేదమంత్రోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించారు అనంతరం యాదవ యూత్ ఆధ్వర్యంలో యువకుల ఆనందోత్సవాల మధ్య కోలాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సౌత్ మోపూర్ గ్రామ భక్తులు, గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో బ్యాంకు ఉద్యోగి మృతి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం చాకలకొండ గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో బ్యాంకు ఉద్యోగి మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకొంది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల మేరకు.. ఉదయగిరి ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో క్యాషియర్ విధులు నిర్వహిస్తున్న షేక్ ఖాజారహంతుల్లా (56) ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చాకలకొండ ఏపీజీబీలో డిప్యూటేషన్ పై ఒక్కరోజు విధులు నిర్వహించేందుకు వెళ్లాడు. బ్యాంకులో విధులు ముగించుకొని స్వగ్రామమైన ఉదయగిరికి తన ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. చాకలకొండ గ్రామ సమీపంలో మేకల మంద రోడ్డుకు అడ్డంగా రావడంతో ఒక్కసారిగా బ్రేక్ కొట్టాడు. దీంతో బైక్ అదుపుతప్పి రోడ్డుపై పడడంతో అతని తలకు తీవ్ర గాయమైంది. అటుగా వస్తున్న వారు గమనించి బ్యాంకు సిబ్బందికి సమాచారం అందించారు. వారు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని చికిత్స నిమిత్తం వింజమూరులోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం నెల్లూరు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు. ఉదయగిరిలో శనివారం జరిగిన ఆయన అంత్యక్రియలకు పలువురు బ్యాంకు ఉన్నతాధికారులు, ఉద్యోగులు హాజరై నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## బాకీ నిమిత్తం భర్త నిర్బంధం

### కుటుంబ పోషణ కష్టమై భార్య ఆత్మహత్య



మృతురాలు చెంచులక్ష్మి ఫైల్‌ఫోటో..

**రాపూరు, మేజర్‌న్యూస్ :** బాకీ నిమిత్తం భర్తను నిర్బంధం చేయడంతో వివాదం తలెత్తి, కుటుంబ పోషణ కష్టమై భార్య ఆత్మహత్య కు పాల్పడిన సంఘటన మద్దెల మడుగులో చోటు చేసుకున్నది. వివరాలలోకి వెళితే దక్కిలి మండలం దండోలు గ్రామానికి చెందిన గిరిజన కుటుంబం ఏకోలు రవీంద్ర, చెంచులక్ష్మి అను భార్యాభర్తలను రాజంపేట సమీపంలోని ఓ గ్రామం వద్ద సిమెంట్ అచ్చులు తయారీకి పనుల కోసం యజమాని వెంకటసుబ్బారెడ్డి తీసుకెళ్లాడు. సరైన కూలీలు రాకపోవడంతో భార్యాభర్తలు రాపూరు మండలం మద్దెలమడుగు వద్ద వేరే పనిలో చేరి బకాయి నిమిత్తం కొంత మొత్తాన్ని యజమాని సుబ్బారెడ్డికి పంపించారు. అయినప్పటికీ అంగీకరించని వెంకటసుబ్బారెడ్డి కొంతమందితో కలిసి ఇటీవల మద్దెల మడుగు వద్దకు వచ్చి భర్త ఏకోలు రవీంద్రను బలవంతంగా తీసుకెళ్లాడు. వారం గడిచినా భర్త వివాదం కొలిక్కి రాలేదు. దీంతో భయాందోళనకు గురైన భార్య చెంచులక్ష్మి శనివారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడింది. మొదట రాపూరు ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యుల సూచనతో గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆమె చనిపోయినట్లుగా వైద్యులు ధ్రువీకరించారు. ఇదే విషయమై బాధితులు కుటుంబం రాపూరు పోలీస్ స్టేషన్‌లో పోలీసులకు ఫిర్యాదు చేసింది. ప్రజాసంఘాల దృష్టికి విషయం తెలియడంతో జై భారత్ ఎస్సీ పోరాట వేదిక రాష్ట్ర కార్యదర్శి తలారి నాగరాజు, రాష్ట్ర యానాది సంఘం అధ్యక్షులు కేసి పెంచలయ్యలు స్పందించి ఉన్నతాధికారుల దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లి బాధితుల పక్షాన అండగా నిలిచారు. న్యాయం చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. వాస్తవాలు సమగ్రంగా విచారించి వెట్టి చాకిరి చేయించి గిరిజన మహిళ ఆత్మహత్యకు కారణమైన యజమానిని వెంటనే అరెస్టు చేయాలని బాధిత కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

## మత్స్యకారులకు అండగా టీడీపీ : ఎమ్మెల్యే



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మత్స్యకారులకు తెలుగుదేశం ప్రభుత్వం అండగా ఉంటుందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. ఆయన కృష్ణపట్నం గ్రామానికి విచ్చేశారు. ఆర్మాటిపాలెం గ్రామంలో గ్రామ కాపుల పట్టాభిషేకం మహోత్సవానికి వచ్చి వారిని ఆశీర్వదించారు. గ్రామ పెద్దలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ నేపథ్యంలో ఆలయంలో ఎమ్మెల్యే పూజా కార్యక్రమాలు చేశారు. గ్రామ కాపులను ఎమ్మెల్యే అభినందించినారు. అనంతరం ఎమ్మెల్యే సోమిరెడ్డి మీడియాతో మాట్లాడారు. గ్రామ కాపులు గ్రామాభివృద్ధికి కృషి చేయాలి అన్నారు. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ పైప్‌లైన్ ఏర్పాటు గ్రామంలో వస్తుందని గ్రామస్తులు చెప్పగా ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకున్నామని మరోచోటకు మార్చివేస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, స్థానిక నాయకులు కోదండరామయ్య, రాగాల శివకృష్ణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆచార్యులకు తిరునక్షత్ర మహోత్సవం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** స్థానిక రంగనాయకుల పేటలో వెంచేసి ఉన్న వేదాంత దేశికర్ స్వామివారి ఆచార్య తిరునక్షత్ర మహోత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. తొలుతశ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి సుప్రభాతం తదుపరి శ్రీ వేదాంత దేశికర్ స్వామివారికి శ్వేత చత్రములతో పల్లకి మహోత్సవం జరిగింది. పినాకినినది తీర్థములతో శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి, వేదాంత దేశిక ఆచార్యకు స్నపన తిరుమంజనం జరిగింది. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి శేష వాహనంపై పల్లకిలో శ్రీ వేదాంతదేశికార్ ఆచార్యులకు రంగనాయకులపేట ఉత్సవం జరిగింది. దివ్య ప్రపంచ పారాయణం, వేద గోష్ఠి పలు దివ్య దేశాల నుంచి ఆచార్యులకు మంగళ శాసనాలు, శాత్మూర తీర్థ ప్రసాద వినియోగం జరిగాయి. ఈ కార్యక్రమం ఆలయ మేనేజింగ్ ట్రస్ట్ కేసి వరదరాజన్, ఎంసి బాలాజీ, బి.రాజగోపాల్, రమేష్, కేసి నరసింహ, కళ్యాణ సుందరం, విజయ్ సారది బట్టర్ ఆధ్వర్యంలో జరిగిన పలువురు భక్తులు పాల్గొన్నారు.

## తాళ్లపూడిలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని తాళ్లపూడి గ్రామపంచాయతీ గమళ్లపాలెం గ్రామం నందు విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా జరిగినాయి. నూతన ఆలయ నిర్మాణకర్తగా మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. తండ్రి కీర్తిశేషులు మెట్టా చంద్రశేఖర్ రెడ్డి జ్ఞాపకార్థంగా ఆలయాన్ని నిర్మించగా ఆదివారం విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా జరిగినాయి. గమళ్లపాలెం ఆలయం నందు పోలేరమ్మ అమ్మవారి మూల మూర్తి, పోతరాజు స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంతో పాటు గోపుర కలశ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు ఆలయ నిర్మాణ కర్త మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మూడవరోజు ఘనంగా జరిగినాయి. ఈ నేపధ్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఘనంగా చేశారు. మేళ తాళాలు, మంగళ వాయిద్యాలు, బాణాసంచా పేలుళ్ల మధ్య వేద మంత్రాలతో ఈ కార్యక్రమాన్ని జరిపారు. అదేవిధంగా భక్తులకు అన్నదానం జరిగింది. మెట్టా కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో పూజలు చేసి మొక్కులు తీర్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి సన్నిధిలో విష్ణు జితేంద్ర రెడ్డి దంపతులు



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలం గంగపట్నం గ్రామంలో వెలసి ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రమైన శక్తిపీఠమైన శ్రీ చాముండేశ్వరి అమ్మవారి దేవ స్థానం వద్ద విజయదశమి పర్వదినాన భక్తులు పెద్దఎత్తున అమ్మవారి దర్శించుకున్నారు. ఇందు లో భాగంగా ఆదివారం అమెరికా వాస్తవ్యులు విష్ణు జితేందర్ రెడ్డి, సింధు దంపతులు, కుమార్తె చాముండేశ్వరి అమ్మవారిని దర్శించుకుని అమ్మ వారి వద్ద పూజా పునస్కారాలు నిర్వహించారు. అమ్మవారి వద్ద పూజ పునస్కారాలు నూతలపాటి అనిల్‌స్వామి, మాచవోలు రామకృష్ణ స్వామి పూజ పునస్కారాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసా దాలు అందజేశారు. తొలుత మంగళ వాయి ద్యాలతో దేవస్థానం కార్యనిర్వహణాధికారి తాత శ్రీనివాస్ రావు, విష్ణు జితేందర్‌రెడ్డి దంపతులను ఆహ్వానించి అమ్మవారి దర్శనం చేయించారు. అనంతరం జితేందర్‌రెడ్డి స్థానికులతో చిన్నప్పుడు ముచ్చట్లు కాసేపు చర్చించారు. గుడి వద్ద కార్యనిర్వాహకులుగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొండూరు సుధాకర్ రెడ్డి, మైపాడు శివాలయం చైర్మన్ సురేంద్ర, కొండూరు వెంకటరమణారెడ్డి, బోద్దుకూరు సుధీర్, పుటికం సూర్యనారాయణ, అమ్మ హ్యాచరీస్ అధినేత దుగ్గా శంకర్ రెడ్డి, నరాల సత్తిబాబు, బిజెపి నాయకులు కేతిరెడ్డి అవినాష్ రెడ్డి, మెట్ట రమేష్‌రెడ్డి సిబ్బంది దండిగుంట శరత్ నాయుడు, పూర్ణిమ లలిత పాల్గొన్నారు.

## నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని ఆందోళన



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆకాశాన్నంటుతున్న నిత్యావసర వస్తువుల ధరల ను నియంత్రించాలని ఆదివారం మండలంలోని బిజ్జంపల్లి గ్రామస్తులు ఖాళీ దబర్లు, డీసులు, బక్కెట్లు పట్టుకొని సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకులు కాకు వెంకటయ్య మాట్లాడుతూ ప్రభుత్వం సరైన చర్యలు చేపట్టకపోవడంతోనే నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. ఓవైపు వ్యవసాయం కలిసిరాక, మరోవైపు నిరుద్యోగ సమస్యలతో అల్లాడుతున్న గ్రామీణ ప్రాంత ప్రజల జీవనం కష్టతరమై ందన్నారు. ఈ తరుణంలో అన్నిరకాల వస్తువులు, నూనెల ధరలు మండుతుండంతో పేద, మధ్యతరగతి ప్రజలకు పండుగ రోజుల్లో సైతం పచ్చడి మెతుకులే కరువయ్యాయన్నారు. ఆహార ధాన్యాలు సమృద్ధిగా ఉన్నప్పటికీ చరిత్రలో ఎన్నడూలేని విధంగా బియ్యం ధరలు ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను గాలికొదిలేసి అన్నిరకాల వస్తువుల ధరలు పెంచి పేదవాడి నడ్డివిరిస్తుందన్నారు. వెంటనే ధరలను నియంత్రించాలని, లేదంటే సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

### వైభవంగా విజయదశమి పర్వదిన వేడుకలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలో విజయదశమి పర్వదిన వేడుకలను శని వారం ప్రజలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయగిరి పట్టణంలోని పార్వతీ పరమేశ్వరాలయం, సంతాన లక్ష్మీదేవి ఆలయాల్లో రాజరాజేశ్వరిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు అమ్మవార్లకు ప్రత్యేక పూలజు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్లను దర్శించి గోత్రనామాలతో అర్చనలు చేయించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. పోలీస్టేషసన్లో ఆయుధ పూజ స్థానిక పోలీస్ స్టేషన్లో విజయదశమి పర్వదినం సందర్భంగా ఎస్ఐలు ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాసుల ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ఆయుధ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకుడి వేదమంత్రాల నడుమ స్టేషన్‌లో ఉన్న ఆయుదాలు, వాహనాలను శుభ్రం చేసి ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం ప్రజలకు ప్రసాదాలు పంచిపెట్టారు.

### కంట్రోల్ రూం ఏర్పాటు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఈనెల 14 నుంచి 16 తేదీ వరకు తుపాన్ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక తహసీల్దారు కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు తహసీల్దారు సుభద్ర ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆయా తేదీల్లో కంట్రోల్ రూంలో ఉద్యోగులు 24 గంటలు అందుబాటులో ఉంటారని, 9989502077 అనే నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదులు చేయవచ్చన్నారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

### రానున్న మూడు రోజులు మండల యంత్రాంగం అప్రమత్తంగా ఉండండి : తహసిల్దార్



**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** రానున్న మూడు రోజులు తుఫాను కారణంగా మండలంలో వర్షాలు పడే అవకాశం ఉందని మండలంలోని అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని మండల తహసిల్దార్ కృష్ణారెడ్డి తెలిపారు. జిల్లా వాతావరణ శాఖ నుంచి హెచ్చరిక జారీ అయిందని లోతట్టు ప్రాంతాలు, నల్లమల అటవీ ప్రాంతాలైన పాంద్రంగి, చింతోడు, వేంపల్లి తోక, లాంటి గ్రామాలలో ప్రజలకు రవాణా అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని తెలిపారు. రేషన్ వస్తువులను సైతం అధికారులు దగ్గర ఉండి తొలి విడతగా ఆయా గ్రామాల్లో పంపిణీ చేయాలని ఆదేశించారు. విద్యుత్‌కు, మంచినీటికి, అసౌకర్యం కలగకుండా ఆయా అధికారులు అందుబాటులో ఉండాలని తెలిపారు. వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు గ్రామాల్లో పర్యటించి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సచివాలయ సిబ్బంది తమ సచివాలయాల పరిధిలో ఉండి ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు.

### ఎక్సైజ్ ఎస్ఐ బాధ్యతల స్వీకరణ

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి ప్రొహిబిషన్, ఎక్సైజ్ పోలీస్టేషన్ ఎస్ఐగా దీప్తికరంత్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న ఎస్ఐ మురళీకృష్ణ నెల్లూరు-1 ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ కాగా, ప్రకాశం జిల్లా కందుకూరు ఎక్సైజ్ పోలీస్టేషన్లో ఎస్ఐగా పని చేస్తున్న దీప్తికరంత్ను ఇక్కడికి బదిలీ చేయడంతో ఆయన బాధ్యతలు చేపట్టారు.

శివాలయంలో అన్నపూర్ణేశ్వరి అలంకారంలో..

## అన్నపూర్ణాదేవి అమ్మవారు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని శ్రీఅన్నపూర్ణాసమేత కాశీవిశ్వే శ్వరాలయం (శివాలయం)లో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరిరోజైన శనివారం విజయదశమి సందర్భంగా అన్నపూర్ణాదేవికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానఅర్చకులు బ్రహ్మశ్రీ మేళ్ళచెరువు శివకుమార్‌శర్మ ఆధ్వర్యంలో అన్నపూర్ణాదేవి అమ్మవారికి అన్నపూర్ణేశ్వరి అలంకారంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీకాశీవిశ్వే శ్వర స్వామికి, అన్నపూర్ణాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు, ప్రధానఅర్చకుల ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి హెూమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు సంతోష్ కుమార్‌స్వామి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు విరివిగా హాజరై అమ్మవారిని, స్వామివారిని సందర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. మహిళాభక్తులు అధికంగా పాల్గొన్నారు.

## రాజరాజేశ్వరిదేవి అలంకారంలో శ్రీ జ్వాలాముఖిఅమ్మవారు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని ఉత్తర బలిజ వీధిలోని శ్రీ జ్వాలాముఖి అమ్మవారు ఆలయంలో ఈనెల 3వతేదీ నుండి శరన్నవరాత్రి ఉత్సవాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు కార్యక్రమాలను రంగరంగవైభవంగా నిర్వంచారు. చివరిరోజైన శనివారం విజయదశమి సందర్భంగా శ్రీ జ్వాలాముఖి అమ్మవారిని రారాఏశ్వరిదేవి అలంకారంతో ప్రత్యేకంగా పూజించారు. భాజాభజంత్రీలు, బాణా సంచాలతో ఉత్సవాలు నిర్వహించారు. ఉభయకర్తలుగా ఆలయ కమిటీ వారు వ్యవహరించారు. ఉభయకర్తల ఇంటినుండి భాజాభజంత్రీలు, బాణాసంచాల కోలాహలంతో ఉభయాన్ని ఆలయానికి తీసుకొచ్చారు. భక్తులు అధికంగా పాల్గొని అమ్మవారిని సందర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## కన్యకాపరమేశ్వరి అలంకారంలో కన్యకాపరమేశ్వరి అమ్మవారు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని శ్రీ వాసవీకన్యకాపరమేశ్వరి కోదండరామస్వామి ఆలయంలో ఈనెల 3వతేదీ నుండి శరన్నవరాత్రి మహెూత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్, మాజీ కౌన్సిలర్ దోర్నాదుల సురేష్‌బాబు, కార్యదర్శి పొన్నూరు హజరత్తయ్య, కోశాధికారి దేవతి సుధాకర్‌రావు, సంయుక్త కార్యదర్శి గార్లపాటి సురేష్‌బాబు, ఉత్సవకమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అమ్మవారికి రోజుకొక అలంకారంతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ప్రతిరోజూ మేళతాళాలు, భాజాభజంత్రీలతో ఉత్సవాలు నిర్వహిస్తూ, అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, ప్రతిరోజూ ఒక్కో అలంకారంతో పూజలు నిర్వహిస్తున్నారు. చివరిరోజైన శనివారం విజయదశమి సందర్భంగా అమ్మవారిని కన్యాకాపరమేశ్వరి అలంకారంతో పూజించగా ఉభయకర్తలుగా కన్యకాపరమేశ్వరి యువజనసంఘం వారు దోర్నాదుల లక్ష్మణమూర్తి, రాజా సత్యనారాయణ, అమరా లక్ష్మణ, శ్రీరామ్ సతీష్, చందాశోబన్‌బాబు, అమరా రామ్మోహన్, మెంటా శ్రీనివాసులు తండ్రి వెంకటేశ్వర్లు,, మెంటా వెంకటేశ్వర్లు తండ్రి సుబ్బారావు, నిడమానూరు నాగేశ్వరరావు,సోమిశెట్టి ప్రసాద్‌లు వ్యవహరించారు. ఈసందర్భంగా అమ్మవారి మూలవిరాట్‌కు బంగారుచీరను అలంకరించారు. యువత కోలాహలంగా పాల్గొన్నారు. ఆలయకమిటీ ప్రతినిధులు, ఆర్యవైశ్యప్రముఖులు, భక్తులు పాల్గొని అమ్మవారిని సందర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

### కొండ్రెడ్డి సంధ్యమ్మకు ఘన నివాళి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి సతీమణి కొండ్రెడ్డి సంధ్యమ్మ 11వ వర్ధంతి సందర్భంగా అల్లూరు మండలం నార్త్ మోపూరు గ్రామంలోని వారి నివాసంలో ఘన నివాళులర్పించారు. కొండ్రెడ్డి సంధ్యమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఆమె కుటుంబ సభ్యులు ఘన నివాళులర్పించారు.

ఇసుక రీచ్ లేని ప్రాంతాలలో..

# ప్రభుత్వమే డమ్ చేసి ప్రజలకు అందజేయాలి : సీపీఐ




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాలో ఇసుక రీచ్యులకు దూరంగా ఉండే ప్రాంతాలలో ఇసుకను ప్రభుత్వమే డమ్ చేసి అక్కడ పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నెల్లూరులోని సిపిఐ కానీ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం ఇసుక రీచ్‌లు ఉన్న ప్రాంతాలకు ఇసుక తీసుకుని వెళ్లాలంటే ట్రాక్టర్, లారీ బాడుగలు చాలా ఎక్కువ కావడంతో సామాన్య ప్రజలు పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అలాగే ఇసుక అవసరం ఎవరికైతే ఉందో వారికి మాత్రమే ఇసుక కేటాయించాలని, కానీ కొన్ని ప్రాంతాలలో స్థానిక అధికార పార్టీకి చెందిన నాయకులు కొంతమంది వారి అధికార ప్రభావంతో ఇసుకను అవసరం లేకున్నా వారి పేరు మీద రిజిస్టర్ చేసుకోవడం ఆ ఇసుకను బయటకు తీసుకొని వచ్చి అధిక రేటుకు అమ్మడం జరుగుతుందని, కనుక ప్రభుత్వమే ఇసుక రీచ్లకు దూరంగా ఉండే ప్రాంతాలకు ఇసుకను తరలిస్తూ అక్కడ ప్రభుత్వ అధికారులు వచ్చే ఎవరికైతే ఆ ప్రాంతంలో ఇసుక అవసరం ఉన్నదో వారికి అందేవిధంగా చర్యలు చేపట్టాలని, తద్వారా సామాన్య ప్రజలకు ఇసుక కొనుగోలు విషయంలో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# కాలనీలో పేరుకుపోయిన చెత్తను తొలగించండి : సీపీఎం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరం 54వ డివిజన్ పరిధిలోని జనార్ధన్‌రెడ్డి కాలనీ 7వ నెంబర్ బూతులో గతవారం రోజుల నుండి కొనసాగుతున్న సిపిఎం సర్వే దృష్టికి అనేకమైన సమస్యలను తీసుకవస్తున్న జనార్దన్ రెడ్డి కాలనీ ప్రజలు, ఖాళీ స్థలాలలో చెట్లు పెరిగి, చెత్తాచెదారం కాళీ స్థలాలు వేసిన దాని కారణంగా చుట్టు పక్కల నివసించే ప్రజలకి అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని ఆ ఖాళీ స్థలాలను శుభ్రం చేయించాలని కోరారు. స్మశానం చివర బజారులో కరెంటు స్తంభాలు లేక రాత్రిపూట చీకటిగా ఉంటుందని ఆ ప్రాంతంలో స్తంభాలు వేసి కరెంటు లైట్లు వేయాలని కోరారు. కుళాయిల్లో వస్తున్న కలుషిత నీటిని అరికట్టి త్రాగేందుకు సురక్షితమైన మంచినీటిని అందించాలి. పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను పెంచి, పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించి దోమల నివారణ చర్యలు చేపట్టాలి. కుళాయిలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు చిన్నచిన్న లీకేజీలను రిపేరు చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగేశ్వర రావు, సిపిఎం పార్టీ 7వ బూత్ కన్వీనర్ నూతలపాటి సురేష్, సిపిఎం పార్టీ సభ్యురాలు మహాలక్ష్మమ్మ డివైఎఫ్ఐ 7వ నెంబర్ బూత్ నాయకులు వాజిద్, సుల్తాన్, దావూద్, ముని, పండు, అబ్బాస్, షాహుల్, జీవన్, సిద్ధిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వెల్‌కమ్ సర్జికల్ షాప్ ప్రారంభం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఇల్లు నగరంలోని కొత్త హాల్ సెంటర్ వద్ద వెల్‌కమ్ సర్జికల్ షాపును శనివారం వదిన వాచ్ కంపెనీ అధినేత షేక్ ఇంతియాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నెల్లూరు నగరంలోని గాంధీ బొమ్మ సెంటర్లో ఇప్పటికే వెల్కమ్ సర్జికల్ షాపులు రెండు ఉన్నాయని అదే విధంగా నూతన బ్రాంచ్‌ను కూడా ప్రారంభించడం శుభ సూచికమన్నారు. జిల్లావ్యాప్తంగా వెల్‌కమ్ సర్జికల్ షాపు బ్రాంచ్‌లను మరిన్ని ప్రారంభించాలని కోరారు. హెూల్ సేల్ షాప్, రిటైల్ షాపును ప్రజలకు అందుబాటులో విధంగా సర్జికల్‌ను అందిస్తున్నారని తెలిపారు. కంపెనీలకు సంబంధించిన వస్తువులు ఇక్కడ దొరుకుతున్నాయని పేర్కొన్నారు. సర్జికల్‌కు సంబంధించిన ఈ షాపులో లభిస్తాయని చెప్పారు. సర్జికల్ షాపులు ప్రస్తుతం డాక్టర్ సలహాలు ఏ విధంగా ఇస్తారో, ఈ సర్జికల్ యజమానులు అందిస్తున్నారు తెలిపారు. ఈ కార్యక్రమంలో షాప్ యజమాని తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రజలకు విద్యుత్ శాఖ హెచ్చరిక



**కావలి, మేజర్‌న్యూస్ :** వాతావరణ అధికారుల సూచనల మేరకు ఆంధ్రప్రదేశ్ వైపు దూసుకొస్తున్న తుఫాను వలన ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు చేస్తున్న సందర్భంగా, కావలి విద్యుత్ శాఖ అధికారులు ముందస్తుగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. మంచినీరును ట్యాంకుల్లో నింపుకోవాలని అలాగే కరెంటు స్తంభాలు దగ్గరకు పిల్లలను పోనీయకుండా పెద్దలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కడైనా గాలి వలన చెట్లు నేలకు వరిగి ఉంటే ఆ ప్రాంతపు లైన్మెన్‌కు సమాచారం అందించాలని కావలి పట్టణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై.వసంతరావు తెలిపారు.

# బడుగు, బలహీన వర్గాలకు అండగా బీసీ ఐక్యత భవన్

## మాజీ ఎమ్మెల్సీ బూదాటి, నాయకులు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో బీసీ ఐక్యత భవన్ ప్రారంభోత్సవ సందర్భంగా బడుగు బలహీన వర్గాలకి అండగా ఉండాలని మాజీ ఎమ్మెల్సీ బూదాటి రాధయ్య పేర్కొన్నారు. స్థానిక కావలి కోపరేటివ్ కాలనీలో బీసీ ఐక్యత భవన్ నూతన కార్యాలయాన్ని ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా స్థానిక ఆర్టిసి బస్టాండ్ ఎదురుగా ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాలలు వేసి ఆయనతోపాటు బీసీ నేతలు, రాజకీయ పార్టీల నాయకులు నివాళులర్పించారు. అనంతరం మేళ తాళాలతో శంకు ధ్వనులతో జనరంజకంగా అక్కడ నుంచి పాదయాత్ర స్థానిక కోపరేటివ్ కాలనీలో ఏర్పాటు చేసిన నూతన బీసీ ఐక్యత భవన్ కార్యాలయంకు పాదయాత్రతో చేరుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ బూదాటి రాధయ్య పాల్గొని, అనంతరం మాజీ ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. కావలిలో బీసీ ఐక్యత భవన్ నూతన కార్యాలయం ప్రారంభోత్సవం తన చేతుల మీదుగా చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. బీసీ ఐక్యత భవన్ నాయకులు బడుగు బలహీన వర్గాలకి అండగా నిలిచి వారి సమస్యల పరిష్కారానికి అండగా ఉండాలని ఆయన కోరారు. బీసీలు రాజ్యాధికారం కోసం అందరు ఐకమత్యంగా కలిసి మెలిసి పోరాడాలని పదవులు గాని రాజ్యాధికారం కానీ బీసీలకు ఎవరు ఇవ్వరని ఎవరికి వారు స్వయంకృషితో పోరాటాలు చేసి సాధించుకోవాలని తాను ఎమ్మెల్సీగా ఎవరి అండదండలు లేకుండా స్వయంకృషితో అయ్యానని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు అడ్వకేట్ పొట్లూరు శ్రీనివాసులు మాట్లాడుతూ, కావలిలో బీసీ ఐక్యత భవన్ నూతన కార్యాలయం ప్రారంభం చేయడం చాలా సంతోషంగా ఉందని నాయకత్వం వహించేవారు బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండాలని ఆయన కోరారు. బీసీ సమస్యలపై పోరాడి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. సోమశిల ప్రాజెక్టు మాజీ చైర్మన్ మధుబాబు నాయుడు మాట్లాడుతూ.. కాలేజీలో చదువుకునే రోజుల్లో బీసీ స్నేహితులతో కలిసిమెలిసి పెరిగామని, బీసీలు కూడా ఉద్యోగ, రాజకీయాల్లో ఎదగాలని, బీసీ ఐక్యత భవన్‌కి పూర్తిస్థాయిలో మద్దతుగా ఉంటామని ఆయన అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు కలిసి పోరాడితేనే రాజ్యాధికారం సాధించవచ్చని దీనికోసం అందరూ కలిసి పోరాటాలు చేయాలని బీసీ ఐక్యత భవన్ కోసం వారి పోరాటాల్లో సలహాలు సూచనలు ఇస్తామని తమ మద్దతు పూర్తిస్థాయిలో ఉంటుందన్నారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు కుట్టుబోయిన బ్రహ్మానందం మాట్లాడుతూ.. కావలి బీసీ ఐక్యత భవన్ కార్యాలయం ప్రారంభించడం సంతోషంగా ఉందని బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పోరాటలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీ ఐక్యత భవన్ రాష్ట్ర అధ్యక్షుడు అద్దంకి ప్రభాకర్ మాట్లాడుతూ, బీసీల కోసం బీసీ ఐక్యత భవన్ ఏర్పాటు చేశామని, బీసీలు ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని రాష్ట్రంలో అధిక సంఖ్యలో బీసీలు ఉన్నారని వారు అనుకుంటే ఏమైనా సాధించగలరని బీసీలు ఏకతాటిపై నిలబడాలని, బీసీలకు రాజకీయ ప్రాధాన్యత కూడా కల్పించాలని తెలిపారు. రాజ్యాధికారం కోసం బీసీలందరూ ఏకం అవ్వాలని అప్పుడే మనకి రాజ్యాధికారం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నేతలు పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాలాజీ, బీసీ ఐక్యత భవన్ గౌరవ అధ్యక్షుడు ఉరిటి గోవిందు, ప్రధాన కార్యదర్శి చిన్ని వరప్రసాదరావు, కార్యవర్గ సభ్యులు ఆవుల మంద శ్రీనివాసులు, ఆవుల శ్రీనివాసులు, కోదండపాణి, రమేష్, మధు, బీసీ ఉద్యోగ నేతలు, వివిధ రాజకీయ పార్టీ నేతలు అధిక సంఖ్యలో ప్రజలు, వివిధ సేవా సంస్థలు పాల్గొన్నారు.

# నేడు మద్యం షాప్‌లకు లాటరీ

## ఉదయం 8 నుండే ప్రక్రియ ప్రారంభమవుతుంది



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా మద్యం షాపులకు కస్తూర్బా కళాక్షేత్రంలో లాటరీ పద్ధతిలో కేటాయించడం జరుగుతుంది. సోమవారం ఉదయం 8 గంటల నుంచి పటిష్ట బందోబస్తు మధ్య జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో లాటరీ లాటరీ ప్రక్రియ ప్రారంభం అవుతుంది. ఎంతో కాలంగా మద్యం వ్యాపారులు పాల్గొంటున్నారు. గత కొన్ని నెలల నుంచి మద్యం మద్యం సిండికేట్లు షాపులను దక్కించుకునేందుకు నానా ప్రయత్నం చేస్తున్నారు. అయితే మద్యం షాపులకు ఈసారి ఎమ్మెల్యేలు, మంత్రులు రంగంలో దిగడంతో మద్యం సిండికేట్‌గా ఏర్పడిన ఆశవహులు ఈ లాటరీ ప్రక్రియ ద్వారా షాపులు ఎలాగైనా దక్కించుకునేందుకు నానా కష్టాలు పడుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అధికార పార్టీ నాయకులు రంగంలో దిగడంతో మద్యం సిండికేట్లు తమకు షాపులు వస్తాయో లేదో వేచి చూస్తున్నారు. ఇప్పటికే అనధికార సిండికేట్లు చర్చలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మంత్రి నారాయణ స్వయంగా తన కార్యకర్తలకు మద్యం షాపులను ఇప్పిచ్చేందుకు రెండు కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి 100 టెండర్లను దాఖలు చేశారు. నియోజకవర్గంలో కూడా ప్రజా ప్రతినిధికి తెలియకుండా మద్యం సిండికేట్లు టెండర్లు వేసిన లాభం లేదని అనుకొని ఆ ప్రజా ప్రతినిధితోనే ముందుగా సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. జిల్లావ్యాప్తంగా 182 షాపులకు గాను 3791 దరఖాస్తులు వచ్చాయి. రెండు లక్షల రూపాయలు టెండర్ దారులు చెల్లించి లాటరీ ప్రక్రియలో పాల్గొంటున్నారు. అన్ని నియోజకవర్గాల్లో అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు రంగంలోకి దిగి బ్రాందీ షాపులను కట్టపెట్టేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. అధికారం పార్టీ కనుసన్నల్లో దాదాపుగా లాటరీ ప్రక్రియ కొనసాగుతున్నట్లు సమాచారం. అధికార పార్టీ అన్నదండలు లేకుండా లిక్కర్ సిండికేట్ షాపులు దక్కించుకున్న లాభం లేని పరిస్థితిగా ఏర్పడింది. అధికార పార్టీని సంప్రదించి షాపు వస్తే తమకు కూడా పర్సంటేజీ ఇస్తామని కొన్ని ప్రాంతంలో ఒప్పందం కుదిరించుకున్నట్లు తెలుస్తుంది. షాపు దక్కించుకున్న వారు 16వ తేదీ నుండి షాపులను తెరవవలసి వస్తుంది. కస్తూర్బా కళాక్షేత్రం నందు జరగబోయే మద్యం షాపుల లాటరీ విధానం ఏర్పాట్లును జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్, డీసీ శ్రీనివాసులు సమక్షంలో జరుగుతుంది.

### తీర ప్రాంత ప్రజలు

# అప్రమత్తంగా ఉండండి

**- కావలి ఆర్డీవో వంశీకృష్ణ**


**విడవలూరు, మేజర్‌న్యూస్ :** తుఫాను కారణంగా మండలంలోని తీర ప్రాంత ప్రజలు మండల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని కావలి ఆర్డిఓ వంశీకృష్ణ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు తుఫాను హెచ్చరికల కారణంగా మండలంలోని తీర ప్రాంతాలను తహసిల్దార్ చంద్రశేఖర్‌తో కలసి ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడనంతోపాటు ఆవర్తనం కూడా ఉన్న కారణంగా తుఫానుగా మారే అవకాశం ఉందని తెలిపారు. ఇది ఈనెల 14 నుంచి తన ప్రభావాన్ని చూపుతోందని 16వ తేదీ చెన్నై తీర ప్రాంత సమీపంలో తీరం దాటి అవకాశం ఉందని తెలిపారు. దీని ప్రభావం మన జిల్లాపై కూడా ఉంటుందని ఇందులో భాగంగా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ప్రాంతాలను అప్రమత్తం చేయడం జరిగిందన్నారు.

ముఖ్యంగా తీర ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకోసంగా తుఫాన్ షెల్టర్లు సిద్ధం చేసుకోవాలని మత్స్యకారులు ఎవరు వేటకు వెళ్ళరాదని తెలిపారు. మత్స్యకారులకు చెందిన బోట్లు వల్ల కూడా సురక్షిత ప్రాంతాలకు తరలించుకోవాలని తెలిపారు.

# విజయవంతంగా టెంపుల్ సిటీ బ్రోచర్ ఆవిష్కరణ

*(మొదటి పేజీ తరువాయి)*

చేపట్టబోతుందన్నారు. అదేవిధంగా టెంపుల్ సిటీ లే అవుట్‌ను ఆనుకొని తిరిగే స్టేడియం కూడా రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి ఉందన్నారు. రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ కన్వీనర్ పీఎల్ రావు మాట్లాడుతూ.. ఆత్మ సంకల్పం ఉండాలని, అప్పుడే మనం అనుకున్న చేరగలిగిన వారమవుతామన్నారు. అదేవిధంగా ఈ ప్రాంతానికి త్వరలో అవుటర్ రింగ్ రోడ్డు నిర్మాణం కూడా జరగబోతుందన్నారు. అది తక్కువ సమయంలో టెంపుల్ సిటీ లేఅవుట్ రోడ్ల నిర్మాణం కానీ, సిమెంట్ రోడ్లు వేయడంలో కానీ సంస్థ ఎండీ బాబురావు కృషి చేస్తున్నారన్నారు. ఈ టెంపుల్ సిటీ లేఅవుట్‌లో ప్లాట్లు కొనుగోలు చేస్తే రెండిరతలు రేట్లు పెరిగే అవకాశం ఉందని, కస్టమర్లు ప్లాట్లు కొనుగోలు చేస్తే ఆదాయం పొందగల రని సూచించారు. సంస్థ సీఈవో ప్రవీణ్ మాట్లాడుతూ.. గొలగమూడి వెంకయ్యస్వామి దేవస్థానం సమీపంలో ఏర్పాటు చేసిన ఈ నూతన టెంపుల్ సిటీ లేఅవుట్‌కి ఎన్‌హెచ్ ఫైవ్ రహదారి నుంచి పది నిమిషాలలో ప్రయా ణం చేసి టెంపుల్ సిటీకి చేరుకోవచ్చున్నారు. ఈ టెంపుల్ సిటీ నుడా అప్రూవల్‌తో పాటు 40 అడుగులు విస్తీర్ణం గల రోడ్లు, కమ్యూనిటీ గ్రేటెడ్, కమ్యూనిటీ అందమైన పార్కులు, ఆహ్లాదకరమైన వాతావరణంలో టెంపుల్ సిటీ లేఅవుట్‌లో ఏర్పాటు చేసి కస్టమర్లకు నుడా అప్రూవల్ చేసిన ప్లాట్‌లను తక్కువ ధరలకు విక్రయిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని కస్టమర్లు ఉపయో గించుకొని ప్లాట్లు కొనుగోలు చేసి ఆదాయాన్ని పొందగలరని కోరుతున్నా మన్నారు. వెంకటాచలం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు




రాజా యాదవ్ మాట్లాడుతూ.. మా ప్రాంతంలో, శ్రీ వెంకయ్యస్వామి దేవస్థానానికి అతి సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన టెంపుల్ సిటీ లేఅవుట్లు కస్ట మర్లు ప్లాట్లు కొనుగోలు చేస్తే రానున్న రోజుల్లో అధికంగా ఆదాయం పొంద వచ్చున్నారు. ఇంత తక్కువ సమయంలో ఎంత అద్భుతంగా అభివృద్ధి చేయ డం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో ఈవీఎం దశరథ రామిరెడ్డి, డైరెక్టర్లు రాజశేఖర్ రెడ్డి, కోటేశ్వరరావు, రజిత, లక్ష్మి, గీతారెడ్డి, ప్రభాకర్, గురు, బ్రహ్మ, ప్రసాద్, హరినాథ్, కస్టమర్లు కంపెనీ ఏజెంట్లు పాల్గొన్నారు.













## పోలేరమ్మను దర్శించుకున్న తెదేపా నాయకులు



**నాయుడుపేట, మేజర్ న్యూస్:** విజయదశమి పండుగ, పార్ధ సారధి అన్న పుట్టిన రోజు సందర్భంగా నెలవల విజయశ్రీ – పార్ధ సారధి దంపతులును సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన పార్టీ యువ నాయకులు గూడూరు సుధీర్ రెడ్డి, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు అవధానం సుధీర్ దసరా పండుగ విజయదశమి నాడు గ్రామశక్తి శ్రీశ్రీ పోలేరమ్మ దర్శించుకున్న తెలుగు దేశం పార్టీ యువ నాయకులు గూడూరు సుధీర్ రెడ్డి, దార్ల రాజేంద్ర,అవధానం సుధీర్ సన్మానించి శుభాకాంక్షలు తెలిపినటీడీపీ యువ నాయకులు మావుదూరు అయ్యప్ప, పలుకూరు ముత్యాలయ్య, రాంకీ, మావుదూరు అనిల్, వెంకట్ సాయి, పవన్ పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఏడిఈగా చంద్రబాబు



**కార్వేటినగరం, మేజర్న్యూస్:** మండల విద్యుత్ శాఖ ఏడిఈగా చంద్రబాబు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇతను పన్నూరులో ఏఈగా పనిచేస్తూ పదోన్నతి పై కార్వేటి నగరం ఏడిఈ గా చంద్రబాబు బాధితులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనను ఎస్ఆర్ పురం వెదురుకుప్పం కార్వేటినగరం మండలాలకు సంబంధించి విద్యుత్ శాఖ అధికారులు ఘనంగా సన్మానించారు. కార్వేటి నగర్ సబ్ డివిజన్లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు.

## జనసేన నాయకుడు వడివేలుకి నివాళులు



**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** మండలంలోని ఆలత్తూరు పంచాయితీ, టి టి కండ్రిగ గ్రామం, జనసేన పార్టీ నాయకుడు అనారోగ్యంతో వడివేలు (30 సంవత్సరాలు) మృతిచెందాడు. ఆయన భౌతిక కాయానికి నివాళులు అర్పించి, కుటుంబానికి భరోసా కల్పించి, జనసేన పార్టీ ఆధ్వర్యంలో రూ.20,000లు ఆర్థిక సహాయం అందించిన జనసేన గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి యుగంధర్. గత ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థి గెలుపుకు ఎనలేని కృషి చేశారని, ఇతను మృతి పట్ల పార్టీకి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గణేష్, నియోజకవర్గ యువజన కార్యదర్శి అన్నామలై, కార్వేటినగరం టౌన్ కమిటీ ఉపాధ్యక్షులు ఉదయ్, మండల కార్యదర్శి అజిత్, జన సైనికులు పాల్గొన్నారు.

## తుఫాన్‌పట్ల అప్రమత్తంగా ఉండాలి

**– ఆర్డీఓ భాను ప్రకాశ్ రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్న్యూస్:** నియోజకవర్గంలో సోమవారం నుండి తుఫాను నేపథ్య ప్రభావంతో శ్రీకాళహస్తి డివిజన్ రెవెన్యూ. పోలీస్ అధికారులు. మండల పరిషత్. సచివాలయం ఉద్యోగులు. అప్రమత్తంగా ఉండాలని ఆర్డీఓ భాను ప్రకాశ్ రెడ్డి అన్నారు. తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర, ఎస్పీ ఆదేశాలు మేరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అధికారులకు సంబంధిత సూచనలు, సలహాలు ఆయన ఇచ్చారు. ఆర్టీవో కార్యాలయంలో అధికారులుతో ఆర్డీఓసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి. ఏర్పేడు. తొట్టంబేడు తహశీల్దార్లు, ఎంపీడీవోలు. సంబంధిత అధికారులు పాల్గొన్నారు. డివిజన్‌లో చెరువులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని, తహశీల్దార్లు, ఎండిఓలు, సంబంధిత పంచాయతీ అధికారులను వీఆర్వోలను ఆదేశించారు.

## భక్తులను ఆకట్టుకున్న హర్షిత నృత్యం



**శ్రీకాళహస్తి, మేజర్న్యూస్:** పట్టణంలోని బహదూర్ పేట శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ప్రాంగణంలో దసరా మహోత్సవాల్లో సందర్భంగా సాంస్కృతి కార్యక్రమాలలో భాగంగా హర్షిత సూర్యకుమార్ భరత నాట్య కార్యక్రమం జరిగింది. శంకర శ్రీగిరి, దుర్గా కవిత్వం, హనుమాన్ చాలీసా, గణేశ పంచరత్నం, తీరాద విలయాటు పిల్లై. పాటలకు భరతనాట్యం చేసింది. అశేష భక్తులు పాల్గొని భరతనాట్యాన్ని కనులారా తిలకరించారు. ఈ కార్యక్రమం అనంతరం ఆలయ కమిటీ చేతుల మీదుగా షీల్డ్, సర్టిఫికెట్ అందించారు.

## చిట్టి బాబును కలిసిన జర్నలిస్టులు



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గంలోని పాలసముద్రం మండలం నుండి టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, తిరుపతి నియోజకవర్గ టిడిపి పరిశీలకులు భీమినేని చిట్టిబాబు నాయుడుని వెదురుకుప్పం సీనియర్ జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిశారు. పాలసముద్రం నుండి కాలినడకన తిరుమలకు గోవింద స్వామి భక్తులతో కలిసి వెళుతున్న చిట్టి బాబు నాయుడు ని పచ్చికాపలంలో కలిశారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు పన్నూరు రవి, చిల్లా గోవిందస్వామి, కామసాని మోహన్ రెడ్డి, పుల్లూరు రఘునాథరెడ్డి, టిడిపి నాయకులు రాజశేఖర్ వర్మ, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ముగిసిన శ్రీ చౌడేశ్వరి దేవి నవరాత్రి ఉత్సవాలు





**పుంగనూరు, మేజర్న్యూస్:** మండలంలోని చదల్ల గ్రామంలో వెలసిన శ్రీ సప్తమాతృక సమేత శ్రీ చౌడేశ్వరీ దేవి నవరాత్రి ఉత్సవాలు శనివారం వైభవంగా పూర్తయ్యాయి. శనివారం మూలవిరాట్టుకు శ్రీ చాముండేశ్వరి దేవి అలంకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా వైదికులు అమ్మవారికి శ్రీ చౌడేశ్వరి హోమం జయాధి హోమం ప్రాయశ్చిత్త హోమం మహా పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు ఆలయ వ్యవస్థాపకులు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఉషశ్రీ దంపతులచే మహా కుంభాభిషేకం మంత్రపుష్పం మహా మంగళహారతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో హోమాది క్రతువులలో పాల్గొన్న భక్తులకు ఎన్టీఆర్ ట్రస్ట్ కార్యదర్శి శివకుమార్ రెడ్డి వారి బృందం చే అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. తొమ్మిది రోజులపాటు వైభవంగా అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడానికి సహకరించిన రుత్వికులకు నిర్వాహకులకు భక్తులకు ప్రజలకు వేణుగోపాల్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.

ఎన్వీఆర్ కప్ టోర్నమెంట్ విజేత గోపిశెట్టిపల్లి....

గత తొమ్మిది రోజులుగా గ్రామంలో జరుగుతున్న ఎన్టీఆర్ క్రికెట్ టోర్నమెంట్లో విజేతలుగా మండలానికి చెందిన గోపిశెట్టిపల్లి యూత్ క్రికెటర్ అసోసియేషన్ నిలిచింది. మొత్తం 62 జట్లు పాల్గొన్న ఈ టోర్నమెంట్లో పోటీలు తొలి రోజు నుంచి తుదిరోజు వరకు నిత్యం హోరాహోరీగా జరిగింది ఫైనల్స్లో గోపిశెట్టిపల్లి , ఏదూరు టీంలు తలపడ్డాయి. విజేతగా నిలిచిన గోపిశెట్టిపల్లి క్రికెట్ జట్టు రూ.50,116, రన్నర్స్ గా నిలిచిన ఏదూరు జట్టు రూ.30,116 బహుమతులు దక్కించుకున్నాయి మూడవ స్థానంలో ఫార్మర్స్ ఆర్మీ క్రికెట్ జట్టు 15,116 రూపాయలు దక్కించుకుంది. వీరికి ఎన్వీఆర్ ట్రస్ట్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి కార్యదర్శి శివకుమార్ రెడ్డి సభ్యులు బహుమతులు అందజేశారు.



## ఎమ్మెల్యే నాని దంపతులకు సత్కారం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులకు శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయడు సన్మానించి సత్కరించారు. శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయడు ఆదివారం ఎమ్మెల్యే పులివర్తి నాని, సుధారెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పులివర్తి నాని ఆయన సతీమణి సుధా రెడ్డిలను శాప్ ఛైర్మన్ శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం చంద్రగిరి నియోజకవర్గ రాజకీయ పరిస్థితులు, సీఎం చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి పర్యటన ఏర్పాట్లపై చర్చించారు.

## అమ్మవారు వేషధారణలో చిన్నారి



**శ్రీకాళహస్తి, మేజర్న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో దసరా ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు విజయదశమి నాడు పార్వేటి ఉత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ జ్ఞాన ప్రసూనాంభికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల నగరోత్సవంలో 108 మంది చిన్నారులు నవదుర్గ అలంకార కేరళ వాయిద్యం మంగళ వాయిద్యం ఓం నమశ్శివాయ అనే నామస్మరణ మధ్య శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తి స్వామి పారువేటి ఉత్సవాన్ని కనుల పండుగ నిర్వహించారు. పారేటి ఉత్సవంలో 108 మంది నవదుర్గ వేషధారణలో ఉన్న చిన్నారులకు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎస్ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ అల్పాహారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వణ అధికారి ఎస్ఎస్ చంద్రశేఖర ఆజాద్ దంపతులు, దేవస్థానం అన్ని శాఖ అధికారులు సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

## గంగమ్మకు పొంగళ్ళు

**వెదురుకుప్పం, మేజర్న్యూస్:** మండలంలోని పచ్చికాపలం పంచాయతీ దాసరి కాలనీలో ఉన్న తిరుపతి శ్రీ గంగమ్మ ఆలయం వద్ద ఆదివారం పొంగళ్ళు పెట్టారు. దేవీ నవరాత్రులు సందర్భంగా చివరి రోజైన ఆదివారం మధ్యాహ్నం అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ప్రజలు పొంగళ్ళు పెట్టి నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో దాసరి కాలనీలోని మహిళలు, పెద్దలు, యువకులు పాల్గొన్నారు.



## క్రాకర్ హోల్డర్స్ దరఖాస్తుకు ఈనెల ఆఖరు 16 తేదీ

**పుంగనూరు, మేజర్న్యూస్:** క్రాకర్ హోల్డర్స్ దరఖాస్తు ఆఖరి తేదీ ఈ నెల 16వ తేదీ వరకు మాత్రమే అని స్టేషన్ ఫైర్ ఆఫీసర్ సుబ్బరాజు తెలిపారు ఆయన మాట్లాడుతూ పుంగనూరు అగ్నిమాపక కేంద్రపరిధిలోపుంగనూరుటౌను,చౌడేపల్లి, సోమల, కందూరు, పెద్ద ఉప్పరపల్లి, సదుము, కల్లూరు మరియు రొంపిచర్లలో2024 సంవత్సరం గాను టెంపరరీ క్రాకర్ హోల్డర్స దరఖాస్తుసమర్పణకు ఈనెల16వతేదీపూర్తిఅవుతాయనివారి వారి పోలీస్ స్టేషన్ పరిధిలో టపాకాయలు పై ఏదైనా కేసు నమోదయి ఉంటే పోలీసు వారిక్లియరింగ్ సర్టిఫికేట్ సమర్పించవలసి ఉంటుందన్నారు. కావున ప్రతి ఒక్క క్రాకర్స్ హోల్డర్స్ గడువులోగా సమర్పించిన దరఖాస్తులు మాత్రమే స్వీకరించబడతాయన్నారు.

## హైవే రోడ్డుపై అగ్నిప్రమాదం

**పుంగనూరు, మేజర్న్యూస్:** పుంగనూరు హైవే రోడ్డుపై ఆదివారం అగ్నిప్రమాదం జరిగిన ఘటన చోటు చేసుకుంది వివరాల్లో కెళితే పుంగనూరు టౌన్ భగత్ సింగ్ కాలనీ మదనపల్లి చిత్తూరు హైవే రోడ్డుపైన ఆదివారం ఉదయం 6.40 గంటలకు అగ్ని ప్రమాద జరిగింది లారీ వెనక టైరు పగిలి అగ్ని ప్రమాదం జరిగినట్లు లారీ డ్రైవర్ తెలియజేశారు. ఫైర్ సిబ్బంది అక్కడ చేరుకొని మంటలను పూర్తిగా అదుపు చేశారు. లారీ వెనక బాగం కొంతవరకు కాలిపోయిందని పుంగనూరు ఫైర్ ఆఫీసర్ సుబ్బారెడ్డి, అగ్నిమాపక సిబ్బంది తెలిపారు.

## మున్సిపల్ వైస్ చైర్మన్ 786రఫీకి పితృవియోగం



**నాయుడుపేట మేజర్ న్యూస్:** నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ 786రఫీకి పితృ వియోగం కలిగింది. 786 రఫీ తండ్రి షేక్ చాన్ భాష ఆదివారం గుండెపోటుతో మృతిచెందారు. చాన్ భాషా పార్థివదేహాన్ని రఫీ నివాసం వద్ద ఉంచారు. ఈ సమాచారం అందుకున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆయా రాజకీయ పార్టీల నాయకులు సంతాపం తెలియజేశారు. అలాగే పట్టణంలోని పలు మసీదుల మతపెద్దలు, మార్కెట్ దుకాణదారులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ చాన్ భాషా మృతి పట్ల సంతాపం ప్రకటించారు.

## శ్రీ రాజరాజేశ్వరీ దేవి అవతారంలో పార్వతీ దేవి

**ఏర్పేడు, మేజర్న్యూస్ :** మండలం లోని చిందేపల్లి శ్రీ పార్వతీ సమేత శ్రీ సిద్దేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం శ్రీ రాజ రాజేశ్వరి దేవి అవతారంలో పార్వతి దేవి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆ ప్రాంత ప్రజలందరూ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీపార్వతి సిద్దేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిరోజు పార్వతి దేవి వివిధ రూపాలలో భక్తులను అనుగ్రహిస్తున్నారు. కావున భక్తులు ఈ నవరాత్రి ఉత్సవాల్లో విశేషంగా భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందవలసినదిగా కోరారు.



# జిల్లా అధ్యక్షుడు 'కాకాణి'ని కలిసిన ఆత్మకూరు నాయకులు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా వైఎస్ఆర్‌కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమితులైన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని ఆత్మకూరు వైసిపి నాయకులు పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు. వారు కాకాణిని శాలువాలు, పుష్ప గుచ్ఛాలతో ఘనంగా సన్మానించి జిల్లా పార్టీ అధ్యక్షులుగా నియమితులైనందుకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. గతంలో జిల్లా అధ్యక్షుడుగా వ్యవహరించి జిల్లాలో వైసిపిని దిగ్విజయంగా కొనసాగించిన కాకాణి గోవర్ధన్‌రెడ్డిని మళ్లీ వైసిపి అధ్యక్షుడుగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నియమించడం హర్షదాయకమని, శుభపరిణామమని వారు పేర్కొన్నారు. కాకాణి నేతృత్వంతో జిల్లాలో వైసిపి గతవైభవం సంతరించుకోనుందని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనందరెడ్డి, సిండికేట్‌ఫార్మర్స్‌సొసైటి మాజీ అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, జిల్లా వైసిపి యువజన విభాగం ప్రధానకార్యదర్శి నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, సోషల్‌మీడియా నియోజకవర్గ కన్వీనర్ గోగుల బాలఅంకయ్య, వైసిపి నాయకులు గడ్డం శ్రీనివాసులురెడ్డి, కాశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మి అలంకారంలో కన్యకా పరమేశ్వరి

- ఘనంగా అమ్మవారి గ్రామోత్సవం
- ముగిసిన దసరా ఉత్సవాలు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని శ్రీకృష్ణ మందిరంలో జరుగుతున్న దసరా ఉత్సవాల్లో భాగంగా శనివారం శ్రీలక్ష్మి అలంకారంలో కన్యకా పరమేశ్వరి దర్శనమిచ్చారు. అమ్మవారికి కావలసిన పూజా సామాగ్రిని ఉభయ దాతలు శింగంశెట్టి రాజగోపాల్, అతని కుమారులు సింగంశెట్టి వెంకట శ్రీనివాస్, సింగంశెట్టి వెంకట సురేష్ బాబులు అందజేశారు. ఈ సందర్భంగా పూజారి అమ్మవారిని అలంకరించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. శనివారం సాయంత్రం ఏఎస్‌పేట ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శమీ దర్శనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని గ్రామంలో గ్రామోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా వివిధ రకాల పూలతో అలంకరించారు. స్థానిక శ్రీ కృష్ణ మందిరం నుండి అమ్మవారిని మేళ తాళాలు బాణాసంచా కాల్చుతూ పలు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహిస్తూ గ్రామోత్సవం నిర్వహించారు. ఈ మేరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే ఆదివారం శ్రీకృష్ణ మందిరంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దాంతో దసరా ఉత్సవాలు ముగిసినట్టు నిర్వాహకులు తెలిపారు.

# అత్యాధునిక వైద్య సేవలకు కేర్ ఆఫ్ అడ్రస్ ప్రైమ్ హాస్పిటల్

- నిష్ణాతులైన డాక్టర్ల టీమ్ నిరంతర పర్యేక్షణ
- అందుబాటులో లేటెస్ట్ మెడికల్ ఎక్యూప్మెంట్
- విలువలతో కూడిన వైద్యం
- ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రైమ్ హాస్పిటల్ అందించే వైద్య చికిత్సలు, ఇక్కడి అత్యాధునిక వైద్య పరికరాలు చూస్తుంటే చిన్నారులకు అనారోగ్య సమస్యలు ఎదురై అత్యవసర పరిస్థితులలో చెన్నైకు పోవాల్సిన అవసరం రాదన్నారు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి. నెల్లూరు నగరంలోని మినీ బైపాస్ రోడ్డులో ఉన్న ప్రైమ్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వేమిరెడ్డి దంపతులు ఆయన ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. చిన్న పిల్లలకు అందించే ట్రీట్మెంట్ గురించి ప్రైమ్ హాస్పిటల్‌కు చెందిన మెడికల్ టీమ్ డాక్టర్ కల్యాణ్ చక్రవర్తి, టి.వి నాగరాజు, కె.వి. అజిత్ రెడ్డిలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి మాట్లాడుతూ.. చెన్నైలో దొరికే ట్రీట్‌మెంట్ ఇక నుంచి మనకు నెల్లూరులో అందుబాటులో ఉంటుందన్నారు. కిడ్స్‌కు సంబంధించి క్రిటికల్ ట్రీట్మెంట్‌కు అవసరమయ్యే జర్మనీకి చెందిన డ్రాగర్ బేబీ లాగ్ వెంటిలేటర్స్, జపాన్ దేశానికి చెందిన నిహాన్ కోడాన్ వంటి లేటెస్ట్ ఎక్యూప్మెంట్ ఏర్పాటు చేసిన ప్రైమ్ హాస్పిటల్ నిర్వాహకులను ఆయన కొనియాడారు. అత్యాధునిక టెక్నాలజీతో కూడిన ఆపరేషన్ ధియేటర్ వున్న ప్రైమ్ హాస్పిటల్ చిన్న పిల్లల హాస్పిటల్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేదల పట్ల దయార్ద్ర హృదయంతో స్పందించాలని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వేమిరెడ్డిని కలిసిన పీసీబి చైర్మన్ డాక్టర్ పి.క్రిష్ణయ్య



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ డాక్టర్ పి.క్రిష్ణయ్య ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. పీసీబీ చైర్మన్ హెూదాలో తొలిసారిగా నెల్లూరు విచ్చేసిన క్రిష్ణయ్య మాగుంట లే అవుట్‌లోని వేమిరెడ్డి నివాసానికి విచ్చేసి నెల్లూరు ఎంపి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి దంపతులతో పారిశ్రామిక అభివృద్ధికి సంబంధించి పలు విషయాలపై చర్చించారు. కాలుష్య రహిత పరిశ్రమల స్థాపనే లక్ష్యంగా సీఎం చంద్రబాబు చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ప్రస్తావించారు. పర్యావరణ హితం దిశగా ఏపీ కాలుష్య నియంత్రణ మండలి చేస్తున్న కృషిని ఆయన వివరించారు.

### ఆత్మకూరు సర్కిల్ పరిధిలో

## 13మద్యం దుకాణాలకు 317దరఖాస్తులు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మద్యం వ్యాపారంపై జనాల్లో మహామక్కువ కన్పిస్తోంది. ప్రధానంగా నాయకులే అధికగంత దరఖాస్తులు చేసి సిండికేట్‌గా ఏర్పడుతున్నారు. ఆత్మకూరు ఎక్సైజ్ సర్కిల్‌పరిధిలో 13 మద్యం దుకాణాలకు నోటిఫికేషన్ ఇవ్వగా గడువుముగియగా మొత్తం 317మంది దరఖాస్తులు చేశారు. ఒక్కో దరఖాస్తుదారు 2లక్షల రూపాయలు చెల్లించడం, లాటరీలో దుకాణం రానివారు ఆ మొత్తం వదులుకోవాల్సి ఉండడం తెలిసిందే. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో మొదటి దుకాణానికి 21మంది, 2వ దుకాణానికి 21మంది, 3వ దుకాణానికి 26మంది, 4వ దుకాణానికి 20మంది, ఆత్మకూరు రూరల్‌లో మొదటి దుకాణానికి 11మంది, 2వ దుకాణానికి 9మంది దరఖాస్తు చేశారు. మండల కేంద్రమైన ఏఎస్‌పేటలో మొదటి దుకాణానికి 30మంది, 2వ దుకాణానికి 30మంది, కలువాయిలో మొదటి దుకాణానికి 36మంది, 2వ దుకాణానికి 32మంది, అనంతసాగరంలో మొదటి దుకాణానికి 26మంది, 2వ దుకాణానికి 23మంది, 3వ దుకాణానికి 32మంది దరఖాస్తులు చేశారు. సోమవారం లాటరీ విదానంలో ఈ 317మందిలో ఎవరిని దుకాణాలు వరించనున్నాయో చూడాల్సి ఉంది.

## మర్రిపాడులో ముగిసిన దసరా ఉత్సవాలు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన మర్రిపాడులో శనివారం రాత్రితో దసరా ఉత్సవాలు ముగిశాయి. మర్రిపాడు సెంటర్లో తొమ్మిది రోజులపాటు ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతి కార్యక్రమాలతో పాటు పందరి భజనలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేశారు. కనకదుర్గమ్మ అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో చేసి పూజలు చేశారు. చివరి రోజున అమ్మవారి విగ్రహాన్ని పురవీధుల్లో గ్రామోత్సవాన్ని నిర్వహించారు.

## వేదగిరిపై మూలవిరాట్‌కు అభిషేకం, ఆదిలక్ష్మి అమ్మవారికి అభిషేకం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం నరసింహ కొండపై వేంచేసియున్న వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానం నందు దసరా దేవీ నవరాత్రుల సందర్భంగా శనివారం ముందుగా ప్రధాన అర్చకులు భాస్కరా చార్యులు ఆధ్వర్యంలో విజయదశమి సందర్భంగా స్వామి వారి మూలవిరాట్ విగ్రహంకు అభిషేకం, ఆదిలక్ష్మి అమ్మవారికి అభిషేకం, శ్రీ సూక్త హెూమం అనంతరం ఆదిలక్ష్మి అమ్మవారు ఆదిలక్ష్మి సమేత లక్ష్మి నరసింహ స్వామితో ప్రత్యేక పుష్పాలంకరణల మధ్య భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉభయకర్తలుగా నెల్లూరు వాస్తవ్యులు కాకాణి నరహరి రెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరించగా అనంతరం స్వామి వారి పారువేట (గిరిప్రదక్షిణ ఉత్సవం) వైభవంగా జరిగింది. ఉభయకర్తలుగా నెల్లూరు వాస్తవ్యులు వేమిరెడ్డి హరనాథ్‌రెడ్డి, అమరనాథ్‌రెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమాలను ఆలయ కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి పర్యవేక్షించగా అర్చక, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా అంజనీ శ్రీకరం నూతన వెంచర్ ప్రారంభం




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని పెద్ద చెరుకూరు సిరి గార్డెన్ దగ్గర అంజనీ శ్రీకరం నూతన వెంచర్‌ని శ్రేయ రియల్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత డాక్టర్ కె.బాబు ఆగస్టస్, పలువురు ప్రముఖులతో కలిసి.. అంజనీ శ్రీకరం వెంచర్ బ్రోచర్‌ను అట్టహాసంగా ప్రారంభించారు. ఈ ప్రారంభానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన తెలుగు దేశం పార్టీ రాష్ట్ర నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి హాజరయ్యారు. నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికి శ్రేయ రియల్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత డాక్టర్ కె.బాబు ఆగస్టస్ శాలువాతో ఘనంగా సత్కరించి.. పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రేయ రియల్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత డాక్టర్ కె.బాబు ఆగస్టస్ మాట్లాడుతూ.. నెల్లూరు నగరం నుంచి నరుకురుకు వెళ్లే రహదారిలో కేవలం ఐదు కిలోమీటర్ల దూరంలోనే పెద్ద చెరుకూరు గ్రామం దగ్గర అంజని శ్రీకరం వెంచర్‌ని ప్రారంభించామన్నారు. ఈ వెంచర్ నుడా అప్రూవల్ కలిగి ఉందని, 100 శాతం వాస్తు,100 శాతం క్లియర్ టైటిల్, బ్యాంక్ రుణాలు కలిగి ఉందన్నారు. 50, 40 అడుగుల వెడల్పు సీసీ రోడ్లు, ఆర్‌సీసీ డ్రైనేజీ సౌకర్యం ఉందన్నారు. ప్లాట్స్ కొనుగోలు చేసే వారందరూ.. అంజనీ శ్రీకరం వెంచర్‌ని సందర్శించి.. ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివయ్య నాయుడు శ్రేయ రియల్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వర్ష ప్రభావ ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన చర్యలకు సిద్ధం

**- కమిషనర్ సూర్యతేజ**

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా ఈనెల 13వ తేదీ నుంచి 16వరకు నెల్లూరు నందు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రానున్న వర్షాలకు వరద ప్రభావానికి లోనయ్యే వివిధ ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన చర్యలను చేపట్టేందుకు సంసిద్ధంగా ఉండాలని నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ ఆదివారం నాడు టెలికాన్ఫరెన్స్ ద్వారా నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది, సచివాలయం కార్యదర్శులను ఆదేశించారు. మాగుంట లే అవుట్ అండర్ బ్రిడ్జ్, ఆత్మకూరు బస్టాండ్, రామలింగాపురం, విజయ మహల్ బాక్స్ బ్రిడ్జి పంప్ హౌస్ తదితర ముంపు ప్రాంతాల వద్ద జాగ్రత్తలు పాటించాలని జనజీవనానికి ఇటువంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీరు, పారిశుధ్యం అందించాలని, అలాగే అత్యవస సేవల నిమిత్తం నగరపాలక సంస్థ కార్యాలయంలో షిఫ్టుల వారీగా సిబ్బందిని నియమించామని, అలాగే ముందస్తు జాగ్రత్తలు భాగంగా రిహబిటీషన్ సెంటర్ల వద్ద లైటింగ్, త్రాగునీరు, శానిటేషన్, అన్ని వసతులతో కూడిన ఏర్పాటులను సిద్ధం చేయవలసినదిగా ఇంజనీరింగ్, పబ్లిక్ హెల్త్ విభాగం అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వర్షపు నీటి ప్రవాహం జనావాసాల్లో ఆగిపోకుండా ఎప్పటికప్పుడు డ్రైను కాలువల్లో పూడికతీత పనులను చేపట్టాలని ఆదేశించారు. నగర వ్యాప్తంగా ప్రధాన మార్గాలు, అండర్ గ్రౌండ్ బ్రిడ్జిల వద్ద వర్షపు నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు వర్షపు నీరు తోడివేయాలని కమిషనర్ ఆదేశించారు.



భారీ వర్షాల ప్రభావానికి గురయ్యే అన్ని డివిజనుల్లో ప్రజాజీవనానికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు.